

నల్లగొండ సత్యనిష్ఠ

నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి భువనగిరి

28 బుధవారం అక్టోబర్ 2026 పేజీలు: 3


# కందికట్ల దాసుతో క్రీడా సంబంధాలు రద్దు

- **ఉమ్మడి నల్గొండ జిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్ నిర్ణయం**

**నల్గొండ, అక్టోబర్ 27, సత్యనిష్ఠ :** మహిళా రిఫరీ పట్ల అనుచిత వ్యాఖ్యల నేపథ్యంలో మాజీ జిల్లా ఫుట్‌బాల్ కోచ్ కందికట్ల దాసుతో అన్ని క్రీడా సంబంధాలను రద్దు చేస్తూ ఉమ్మడి నల్గొండ జిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్ నిర్ణయం తీసుకుంది. నిజామాబాద్ లో సెప్టెంబర్ 4-7 వరకు జరిగిన రాష్ట్రస్థాయి జూనియర్ బాలికల పోటీల్లో ఘటన జరిగింది. తెలంగాణ ఫుట్‌బాల్ అసోసియేషన్ సూచన మేరకు షోకాజ్ నోటీసు ఇచ్చినా స్వీకరించకపోవడం, 7 రోజుల్లో వివరణ ఇవ్వకపోవడంతో 21-10-2026న ఉత్తర్వు జారీ చేసింది. ఈ నిర్ణయాన్ని అసోసియేషన్ అధ్యక్షులు బండారు ప్రసాద్, ప్రధాన కార్యదర్శి బొమ్మపాల గిరిబాబు ప్రకటించారు.

# ప్రత్యేక రైతు నేస్తం కార్యక్రమం

- **ఖేతి బచావో అభియాన్‌పై అవగాహన సమావేశం**




**మిర్యాలగూడ, సత్యనిష్ఠ, అక్టోబర్ 27:** మండలంలోని కొత్తగూడెం రైతు వేదికలో నిర్వహించిన ప్రత్యేక రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా రైతులు, రైతు ఉత్పత్తిదారుల సంఘాలు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులకు ఆర్థికంగా ఎదగడానికి ఉన్న అవకాశాలపై అవగాహన కల్పించారు.

ఈ కార్యక్రమంలో భాగంగా సంబంధిత సంఘాల సభ్యులు వివిధ ఆర్థిక అవకాశాలను సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలని సూచించారు.

అలాగే ప్రజాప్రతినిధులు, పీఏసీఎస్ చైర్మన్లు, మార్కెట్ కమిటీ చైర్మన్లు, రైతు సంఘాల ప్రతినిధులు, సంబంధిత శాఖల సిబ్బంది సమన్వయంతో పనిచేసి రైతులకు ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలపై అవగాహన కల్పించాలని తెలిపారు.

**ఖేతి బచావో అభియాన్‌లో భాగంగా పంటల మార్పిడిపై అవగాహన**

యాసంగి సీజన్‌లో వరి పంట సాగుకు ప్రత్యామ్నాయంగా ఆరుతడి పంటలైన పెసర్లు, మినుములు, నువ్వులు, వేరుశనగ, ఇతర పప్పుధాన్యాలు, కూరగాయలు తదితర పంటల సాగును ప్రోత్సహించాలని సూచించారు. ఈ అంశంపై గ్రామస్థాయిలో విస్తృతంగా ప్రచారం నిర్వహించి రైతులకు అవగాహన కల్పించాలని, ఈ కార్యక్రమాలను డిసెంబర్ 15వ తేదీ వరకు కొనసాగించాలని సంబంధిత అధికారులకు సూచించారు.

ఫార్మర్ రిజిస్ట్రీ 100 శాతం పూర్తి చేయాలి. రైతులకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు సక్రమంగా అందేలా ఫార్మర్ రిజిస్ట్రీ నమోదును 100 శాతం పూర్తి చేయడానికి అధికారులు, సిబ్బంది సమన్వయంతో కృషి చేయాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో ఎల్. వీరన్న పంచాయతీ కార్యదర్శి, ఎం. నర్సిరెడ్డి రైతు సంఘం అధ్యక్షులు, ఎన్. వెంకటపాల్ రెడ్డి రైతు సంఘం అధ్యక్షులు, పి. ప్రసాద్ సర్పంచ్, కొత్తగూడెం, బి. సతీష్ సీఈఓ, పీఏసీఎస్, మిర్యాలగూడ పి. నాగయ్య సీఈఓ, పీఏసీఎస్, అలగడప ఎం. ప్రవీణ్ రెడ్డి సీసీ, ఐకేపీ వెంకన్న ఎఫ్‌పీఓ, ఇలాపురం రవి ఎఫ్‌పీఓ, కిష్టాపురం నాగిరెడ్డి చింతపల్లి జె. మోహన్ రెడ్డి నాతాళ్లపాడు, నర్సింహారెడ్డి (వివరాలు నిర్ధారించాలి) వ్యవసాయ శాఖ అధికారులు: కోనిరెడ్డి జగదీశ్వర్ రెడ్డి ఏడీఏ మిర్యాలగూడ, మేకల రుషేంద్ర మణి మండల వ్యవసాయ అధికారి, మిర్యాలగూడ ఏఈఓలు: ఎం. రమేష్, మలావత్, నల్లగంటి నాగయ్య, రూపావతి పార్వతి తదితరులు పాల్గొన్నారు. రైతుల సంక్షేమం, వ్యవసాయ రంగ అభివృద్ధి, పంటల మార్పిడి, రైతు సంఘాల ఆర్థిక బలోపేతం లక్ష్యంగా సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతు సంఘాల ప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

# రైస్ మిల్లులో వే బ్రిడ్జి కాంటాలను అధికారులు తనిఖీ చెయ్యాలి

**బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్**



**సత్యనిష్ఠ,మిర్యాలగూడ, అక్టోబర్ 27 :** అన్ని రైస్ మిల్లుల్లో ఉన్న వే బ్రిడ్జి కాంటాలను అధికారులు తక్షణమే తనిఖీ చేయాలని బీసి యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆరుగాలం కష్టపడి రైతులు తిండి నిద్ర మానేసి పంటను కాపాడుకొని రైస్ మిల్లులకు ధాన్యాన్ని తీసుకొస్తున్నారు అయితే అక్కడ ఉన్నటువంటి వే బ్రిడ్జి కాంటాలు సక్రమంగా పనిచేస్తున్నాయా లేదా కాంటాలో తేడా ఉంటుందా అని రైతులకు ఎన్నో అనుమానాలు ఉన్నాయని ఆయన అన్నారు. రైతుల పండించిన ప్రతి ధాన్యం గింజ కు న్యాయం జరిగేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని, రైతులకు న్యాయం చేసే విధంగా నిరంతరం కాంటాల పై పర్యవేక్షణ ఉండాల ని, అలాగే రైతులను మోసం చేస్తున్నట్టు కాంటాలో అక్రమాలు ఉన్నట్టు తేలితే సంబంధిత మిల్లును సీజ్ చేయడమే కాక యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకొని రైతులకు న్యాయం చేయవలసిందిగా సంబంధిత అధికారులను కోరుతున్నామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ యువజన సంఘం జిల్లా సిద్ధం రాజు, బీసీ యువజన సంఘం నియోజకవర్గం నాయకులు మునగల శైలేందర్, బీసీ యువజన సంఘం పట్టణ కన్వీనర్ పట్టేటి రమేష్, బీసీ యువజన సంఘం పట్టణ నాయకులు లక్ష్మణ్,రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# బస్సు ప్రమాదంలో గాయపడిన వారిని పరామర్శ..!

**పరామర్శించిన డీసీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి చిలుకూరి బాలకృష్ణ..**



**మిర్యాలగూడ,సత్యనిష్ఠ, అక్టోబర్ 27:** ఏడు కోట్ల తండా దగ్గర నల్గొండ నుంచి వస్తున్న ఆర్టీసీ బస్సు లారీని వెనుక నుంచి ఢీ కొట్టింది. ప్రయాణికుల అందరికీ స్వల్ప గాయాలు అయ్యాయి. అంబులెన్స్ లో ఏరియా ఆస్పత్రికి తీసుకువచ్చి చికిత్సచేస్తున్నారు. ఈ విషయం తెలుసుకున్న డీసీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి చిలుకూరు బాలకృష్ణ ప్రభుత్వ ఆసుపత్రికి ఇన్చార్జి డిఎస్పి రవితో కలిసి వచ్చి బస్సు ప్రమాదంలో గాయపడిన వారిని పరామర్శించారు. గాయపడిన వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్య సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు దేశిడి శేఖర్ రెడ్డి , కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# టీఎస్‌యూటీఎఫ్ గరిడేపల్లి మండల నూతన కమిటీ ఎన్నిక



**సత్య నిష్ట ఆర్ సి హుజుర్నగర్:** గరిడేపల్లి: తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (TSUTF) గరిడేపల్లి మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల మహాసభల సందర్భంగా నూతన కమిటీని ఎంపిక చేశారు. మండల అధ్యక్షుడిగా బి. నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శిగా జి. వెంకటరెడ్డి ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా బి. నవీన్ కుమార్, మహిళా ఉపాధ్యక్షురాలిగా టి. రేణుక, కోశాధికారిగా చి. సుదర్శన్ ఎన్నికయ్యారు. అలాగే జిల్లా బాధ్యతల్లో ఎస్. అనిల్ కుమార్, కె. బాలస్వామి తదితరులు పాల్గొనగా, నూతన కమిటీ సభ్యులకు బాధ్యతలు అప్పగించారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం, ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణ, ఉపాధ్యాయుల హక్కుల సాధన కోసం ఐక్యంగా కృషి చేయాలని ఈ సందర్భంగా నాయకులు పిలుపునిచ్చారు.

## సోంపంగు అఖిల్ మరణం బాధాకరం



కోదాడ - అక్టోబర్ 27 (సత్యనిష్ఠ) కోదాడ మున్సిపాలిటీలో పనిచేస్తున్న (జవాన్) పుల్లయ్య కుమారుడు సోమపంగు అఖిల్ ఈరోజు అనారోగ్యం తో మృతి చెందారు. అతని మృతి బాధాకరమని సిఐటి నాయకులు అన్నారు. భౌతిక కాయానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న సిఐటియు జిల్లా అధ్యక్షులు కోటగిరి వెంకటనారాయణ, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు ఎం ముత్యాలు, మున్సిపల్ యూనియన్ అధ్యక్షులు కొమ్ము నాగేశ్వరరావు, కార్యదర్శి నాగమణి, కుడుముల గోపి దేవిక, ధనమ్మ, బెనర్జీ, వై వి, కమలమ్మ, కాంతమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటు హక్కు కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి



కోదాడ-అక్టోబర్ 27 (సత్యనిష్ఠ): వరంగల్--ఖమ్మం--నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో అర్హులైన పట్ట భద్రులు తమ ఓటు హక్కు నమోదు చేసుకోవాలని మాజీ ఎంపీటీసీ గుండు శ్రీనివాస్ కోరారు. మంగళవారం నడిగూడెం మండల కేంద్రంలో విలేకరుల తో ఆయన మాట్లాడుతూ, ప్రజాస్వామ్యం లో ఓటు హక్కు ఎంతో విలువైనదని, అర్హులైన ప్రతి పట్టభద్రుడు ఎమ్మెల్సీ ఓటరుగా నమోదు చేసు కోవాలని సూచించారు. పట్టభద్రులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకొని ఆన్ లైన్ చేసిన పత్రాల పై గెజిటెడ్ సంతకం చేయించి. తహసీల్దార్ కార్యాలయం లో అందించి తమ ఓటు హక్కును పొందాలని కోరారు. వచ్చే నెల 6 వ తేదీ వరకు గడువు ఉందని అర్హులైన పట్టభద్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## భూక్య రాంబాబు దంపతులకు ఘనంగా శాలువాతో సత్కరణ

### కృతజ్ఞతలు తెలిపిన పెరికేటి లక్ష్మి కుటుంబ సభ్యులు



సత్యనిష్ఠ,మిర్యాలగూడ, అక్టోబర్ 27: పట్టణంలోని 6వ వార్డు ఇందిరమ్మ కాలనీకి చెందిన పెరికేటి లక్ష్మి వితంతు పెన్షన్‌ను నాగార్జునసాగర్ హిల్ కాలనీ నుంచి మిర్యాలగూడకు మార్పించడంలో కృషి చేసిన 6వ వార్డు బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ భూక్య రాంబాబు వారి సతీమణి అరుణ లకు పెరిగేటి లక్ష్మి కుటుంబ సభ్యులు శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలియజే శారు. ప్రతి నెల పెన్షన్ కోసం దూరప్రాంతానికి వెళ్లాల్సిన ఇబ్బందులు తొలగడంతో కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సురోజు సాంబయ్య చారి, పెరిగేటి నాగార్జున, కర్నాటి స్వాతి తదితర కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## జై జవాన్ జై కిసాన్ - జై పోలీస్ నినాదాలతో బైక్ ర్యాలీ

- జిల్లా ఎస్పీ నరసింహ

సూర్యాపేట (సత్యనిష్ఠ స్టేట్ బ్యూరో గౌస్) : పోలీసు అమరవీరుల సంస్మరణ కార్యక్రమాలలో భాగంగా సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఖమ్మం చౌరస్తా నుండి పిఎస్ఆర్ సెంటర్, కోర్టు చౌరస్తా మీదుగా ఎస్పీ ఇంజనీరింగ్ కళాశాల చౌరస్తా వరకు పోలీసు అమరుల సంస్మరణ బైక్ ర్యాలీ నిర్వహించడం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పి నరసింహ ఐపిఎస్ అధికారులతో కలిసి జిల్లా ఖమ్మం చౌరస్తా వద్ద బైక్ ర్యాలీ ప్రారంభించారు, పిఎస్అర్ సెంటర్, కల్నల్ సంతోష్ బాబు చౌరస్తా మీదుగా ఎస్పీ ఇంజనీరింగ్ కళాశాల వరకు జరిగినది. ఎస్పీ కళాశాల వద్ద పౌరులతో కలిసి జై జవాన్ , జై కిసాన్, జై పోలీస్ అంటూ, పోలీసు అమరవీరుల ఆశయాలను సాధిస్తాం అని పౌరులతో కలిసి నినాదాలు చేశారు.





అమరుల స్మారకార్థం ఘనంగా నివాళి ఘటించారు. ఈ సందర్భంగా ఎస్పి నరసింహ మాట్లాడుతూ అమరవీరుల సంస్మరణ కార్యక్రమాలలో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. పోలీసు అమరవీరులు చేసిన త్యాగాలను ప్రజలకు తెలియజేయాలని సదుద్దేశంతో మరియు పోలీసులు చేసే కఠినతరమైన విధులను ప్రజలకు తెలియజేయాలని ఉద్దేశంతో నిర్వహించడం జరుగుతుందని. ప్రతి పౌరుడు పోలీసు సమరవీరుల త్యాగాలను స్మరించుకోవాలని, పోలీసు త్యాగాలకు గుర్తుగా ప్రతి ఒక్కరు సత్ప్రవర్తనతో చట్టానికి లోబడి నడుచుకోవాలని సూచించారు, పోలీసు అమరవీరులను అనునిత్యం స్మరించుకుంటూ, నిరంతరం ప్రజలలో చిరస్మరణీయంగా ఉండటానికి నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి, అర్మడ్ డిఎస్పీ నరసింహ చారి, సిఐలు రాజశేఖర్, వెంకటయ్య, రామారావు, శివ కుమార్, ఆర్ఐ లు నారాయణ రాజు, ప్రవీణ్ కుమార్, జానయ్య, ఆర్ఎస్ఐ సురేష్, ఎస్సైలు సందీప్, సాయిరాం, మహేష్, రహీముద్దీన్, కనకరత్నం, పోలీస్ సంఘం అధ్యక్షులు రమేష్, సెక్రెటరీ కిరణ్, యువత, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## నల్గొండ జిల్లాను కరువు ప్రాంతంగా ప్రకటించాలి

### కలెక్టరేట్ ఎదుట ఏఐకేఎంఎస్ ధర్నా

**నల్గొండ, అక్టోబర్ 27, సత్యనిష్ఠ:** నల్గొండ జిల్లాను కరువు ప్రాంతంగా ప్రకటించి రైతులు, కూలీలను ఆదుకోవాలని ఏఐకేఎంఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎం.డేవిడ్ కుమార్ డిమాండ్ చేశారు. కలెక్టరేట్ ఎదుట ధర్నాలో పంట నష్టాలపై సర్వే, నష్టపరిహారం, రుణాలు, ఉపాధి హామీ, తాగునీరు, పశుగ్రాసం కల్పించాలని కోరారు. జిల్లా అధ్యక్షులు జ్వాల వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి అంబటి చిరంజీవి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు గజ్జి రవి, వేముల శంకర్, సహాయ కార్యదర్శి సిలువేరు జానయ్య, జిల్లా నాయకులు బీరెడ్డి సత్తిరెడ్డి,





బూరుగు సత్తయ్య, అంబటి నర్సయ్య, కల్లూరి అయోధ్య, ఏనుగు సత్తిరెడ్డి, పీవోడబ్ల్యూ జిల్లా కార్యదర్శి పజ్జూరు ఉపేంద్ర, పీవైఎల్ జిల్లా కార్యదర్శి బీవీ చారి, ఐఎఫ్టీయూ జిల్లా అధ్యక్షుడు బొంగరాల నర్సింహా, పీడీఎస్యూ జిల్లా కార్యదర్శి పోలె పవన్, నాయకులు రావుల వీరేశం, దాసరి నర్సింహా, శంబయ్య, హరి కృష్ణ, అంజయ్య, శ్రీను, బొమ్మపాల అశోక్, తీగల నర్సింహా పాల్గొన్నారు.

## అఖిల భారత కిసాన్ మహాసభలను జయప్రదం చేయండి

### బెల్లంకొండ సత్యనారాయణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి

కోదాడ - అక్టోబర్ 26 (సత్యనిష్ఠ) నల్లగొండ పట్టణంలో నవంబర్ 15వ తారీకు నుండి 18 తారీకు వరకు జరిగే అఖిల భారత కిసాన్ మహాసభ లను జయప్రదం చేయాలి అని నడిగూడెం మండల కేంద్రంలో కరపత్రాలను ఆవిష్కరణ చేసి రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా రైతాంగ పోరాటాలు చేసిన వెయ్యి మంది రైతు ప్రతినిధులు పాల్గొనే అఖిల భారత రైతు మహాసభ లను జయప్రదం చేయాలని సత్యనారాయణ రైతులకి పిలుపు నిచ్చారు. రైతాంగం



ఎదుర్కొంటున్న అనేక సమస్యలు చర్చించి పోరాటాలు రూపొందించడం జరుగు తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గీత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు, రైతు సంఘం సీనియర్ నాయకులు ఏనుగుల వీరాంజనేయులు, మాజీ వైస్ ఎంపీపీ కొరట్ల శ్రీనివాస్, మాజీ కో ఆప్షన్ సభ్యులు ఎస్కే లతీఫ్ బాబు, సీనియర్ నాయకులు అనంతల కృష్ణయ్య, మాజీ ఉపసర్పంచ్ సుధాకర్ రెడ్డి, తిరుపతిరెడ్డి, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం-వరంగల్-నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటర్ నమోదు

**కోదాడ - అక్టోబర్ 27 (సత్యనిష్ట)** నియోజక వర్గ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ఆదేశానుసారం శ్రీరంగాపురం చాకిరాల, రామాపురం, ఈకే పేట, తండా, తెల్లబెల్లి, రత్నవరం, గ్రామాలలో టిఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ ఓటర్ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పల్లా నర్సిరెడ్డి మాట్లాడుతూ 2023 లోపు గ్రాడ్యుయేషన్ పూర్తి చేసుకున్న ప్రతి ఒక్కరిని ఓటరుగా నమోదు చేయించాలని, గ్రామ కోఆర్డి నేటర్లకు సూచించారు ప్రజాస్వామ్యంలో ఓటు అనేది వజ్రాయుధం లాంటిదని ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేసుకుంటేనే




ప్రభుత్వాన్ని మనము నిలదీసే హక్కు మనకుంటుందని ఓటరుగా నమోదు చేసుకోకపోతే ప్రభుత్వాన్ని ప్రశ్నించే హక్కు ఉండదని ప్రభుత్వ ఫలాలు కూడా పొందే అర్హత లేదని మనకోసం పనిచేయని ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలంటే ప్రతి ఒక్కరూ తమ ఓటును నమోదు చేసుకొని వచ్చే ఎమ్మెల్సీ ఎన్నికల్లో టిఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించా లని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల సమన్వయ కమిటీ సభ్యులు అనంతుల ఆంజనేయులు, గార్లపాటి శ్రీనివాసరెడ్డి, నల్లమాద నారాయణరావు, కూరాకుల కృష్ణమూర్తి, గ్రామ కోఆర్డినేటర్లు కృష్ణయ్య, రెడ్డిపల్లి శ్రీనివాస్, చింతలూరి రవి, సురేష్, సైదులు, వెంకట్ రెడ్డి, సైదిరెడ్డి, పోలంపల్లి అశోక్, గ్రామ శాఖ అధ్యక్షులు పోలంపల్లి వెంకటేశ్వర్లు, భూక్య వెంకన్న, మాజీ సర్పంచులు నాగేష్, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

# గాంధీ దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలి: బీజేపీ రాష్ట్ర నాయకులు పిల్లి రామరాజు యాదవ్

**నల్గొండ, అక్టోబర్ 28, సత్యనిష్ట:** ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై వ్యక్తిగత వ్యాఖ్యలు చేయడం సరికాదని, రాజకీయ విమర్శలు అభివృద్ధి, పాలన, ప్రజా సమస్యలకే పరిమితం కావాలని బీజేపీ రాష్ట్ర నాయకులు పిల్లి రామరాజు యాదవ్ అన్నారు. మంగళవారం నల్గొండ పట్టణంలోని గడియారం సెంటర్‌లో బీజేపీ జాతీయ పార్టీ పిలుపు మేరకు కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు కంది లక్ష్మారెడ్డి, యాస అశోక్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర నాయకులు పోలేపాక సాంబయ్య,



25వ డివిజన్ కార్పొరేటర్ వంగూరి రాణి, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు రావెల్ల కౌశల్య, కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి యానాల కర్ణాకర్ రెడ్డి, యువ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు బోడిగ భరత్, బీజేపీ వన్ టౌన్ కన్వీనర్ పెరిక నర్సింహ, జి. చెన్నారం ఉపసర్పంచ్ ఉప్పునూతల వెంకన్న, నాయకులు ఊటుకూరి వెంకట్ రెడ్డి, లకడాపురం వెంకన్న, ఆకునూరి సత్యనారాయణ, కుంభం వెంకట్ రెడ్డి, కళ్యాణ్ ఉపేందర్, చింతపల్లి వెంకన్న, పండగ లింగస్వామి, జక్కుల శంకర్, దొండ ముఖేష్, ముత్యాల శంకర్ రెడ్డి, బీపంగి చంటి, ఆది శీను, శ్రీనివాస్ చారి తదితరులు పాల్గొన్నారు.

## అధికారులు ఎన్నికల పనుల్లో...

# ఆదివాసీయేతరుల అక్రమ కట్టడాల జోరు!



**రంపచోడవరం, అక్టోబర్ 28, సత్యనిష్ట:** స్థానిక సంస్థల ఎన్నికల నియమావళి అమల్లో ఉండటాన్ని ఆసరాగా చేసుకుని రంపచోడవ రంలో గిరిజన చట్టాలను ఉల్లంఘిస్తూ అక్రమ బహుళ అంతస్తుల నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయని ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజ శ్రీను ఆరోపించారు. అధికారులు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను నిర్వహించడం లేదని, ఫిర్యాదులకు “డిసెంబర్ వరకు తీసుకోము” అని నిర్లక్ష్యంగా సమాధానమిస్తున్నారని మండిపడ్డారు. 1/70 చట్టం అమల్లో ఉన్నా గ్రామ పంచాయతీ అనుమతులతో ఆదివాసీయేతరులు ఇష్టానుసారంగా కట్టడాలు చేస్తున్నారన్నారు. జిల్లా పాలనాధికారి వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# పట్టభద్రుల ఓటర్ నమోదుపై దృష్టి సారించాలి - మాజీ మంత్రి జగదీష్ రెడ్డి

**దేవరకొండ, అక్టోబర్ 27, సత్యనిష్ట :** దేవరకొండలో మంగళవారం నిర్వహించిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటర్ నమోదు సన్నాహక సమావేశంలో మాజీ మంత్రి గుంతకండ్ల జగదీష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే రామావత్ రవీంద్ర కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రజా సమస్యలనుపట్టించుకోకుండా స్కామ్ లకు పాల్పడుతోందని ఆరోపించారు. రాష్ట్రంలో కరువు పరిస్థితులు ఉన్నా ప్రభుత్వం స్పందించడం లేదన్నారు. కృష్ణా జలాల్లో తెలంగాణ వాటా 18 టీఎంసీలను కూడా వినియోగించుకో లేకపోవడం ప్రభుత్వ వైఫల్యమని విమర్శించారు. అర్హులైన ప్రతి పట్టభద్రుడు ఓటరుగా నమోదు కావాలని పిలుపునిచ్చారు.